# నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కామారెడ్డి

సోమవారం 4 డిసెంబర్ 2023 | MONDAY, DECEMBER 4, 2023 | KAMAREDDY | పేజీలు : 8 PAGES


## సెంటిమెంట్‌ను బద్దలుకొట్టిన పోచారం

- చరిత్ర తిరగరాసిన శ్రీనివాసరెడ్డి
- ఏడో సారి ఘన విజయం సాధించిన పోచారం



రిటర్నింగ్ అధికారి నుంచి గెలుపు ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న పోచారం శ్రీనివాసరెడ్డి



నిజామాబాద్‌లో పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపులో నిమగ్నమైన ఎన్నికల సిబ్బంది




# కాంగ్రెస్ విజయం

## ఉమ్మడి జిల్లాలో నాలుగుచోట్ల హస్తం గెలుపు

- రెండు చోట్ల బీఆర్‌ఎస్ గెలుపు
- మూడు అసెంబ్లీ సెగ్మెంట్లలో వికసించిన కమలం
- ఉమ్మడి జిల్లాలో మిశ్రమ ఫలితాలు
- మూడు పార్టీల వైపు మొగ్గిన ఓటర్లు
- విజేతల్లో ఆరు కొత్త ముఖాలే..
- బాన్సువాడలో పట్టు నిలుపుకున్న పోచారం..
- బాల్కొండలో హ్యాట్రిక్ సాధించిన వేముల
- కామారెడ్డిలో తుదివరకు హోరాహోరీగా సాగిన పోరు
- జుక్కల్‌లో స్వల్ప తేడాతో ఓడిన షిండే
- బోధన్‌లో సుదర్శన్‌రెడ్డి విజయం



గెలుపొందినట్లు ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న వేముల

## హ్యాట్రిక్ కొట్టిన వేముల

**ఉత్కంఠ రేపిన** ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యాయి. ఉమ్మడి జిల్లాలో మిశ్రమ ఫలితాలు వచ్చాయి. మొత్తం తొమ్మిది నియోజకవర్గాల్లో గతంలో బీఆర్ఎస్‌కు పట్టం కట్టిన ఓటర్లు.. ఈసారి మూడు పార్టీలనూ ఆదరించారు. రెండు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్‌కు, మూడుచోట్ల బీజేపీకి, నాలుగు సెగ్మెంట్లలో కాంగ్రెస్‌ను గెలిపించారు. విజేతల్లో ఆరుగురు కొత్త అభ్యర్థులు తొలిసారి అసెంబ్లీలో అడుగు పెట్టనున్నారు. నిజామాబాద్ అర్బన్, ఆర్మూర్, కామారెడ్డిలలో బీజేపీ అభ్యర్థులు ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా, పైడి రాకేశ్‌రెడ్డి, కాటిపల్లి వెంకటరమణారెడ్డి గెలుపొందారు. వీరితో పాటు జుక్కల్‌లో విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థి తోట లక్ష్మీనారాయణ, ఎల్లారెడ్డి నుంచి గెలుపొందిన మదన్‌మోహన్‌రావు సైతం అసెంబ్లీకి కొత్తగా ఎన్నికైన వారే కావడం గమనార్హం. బాన్సువాడలో స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి మరోసారి తనకు ఎదురే లేదని నిరూపించుకున్నారు. బాల్కొండ నుంచి బరిలో దిగిన మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి హ్యాట్రిక్ సాధించారు. జుక్కల్‌లో మొదటి నుంచి ఆధిక్యంలో ఉన్న బీఆర్ఎస్.. చివరి రౌండ్లలో వెనుకబడింది. కేవలం 1152ఓట్లతో షిండే ఓడిపోయారు. మూడోసారి గెలుపు ఖాయమనుకున్న బోధన్ ఎమ్మెల్యే షకీల్.. మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి చేతిలో స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యారు.

– నిజామాబాద్, డిసెంబర్ 3 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

లోపలి పేజీల్లో